ఫ్యాన్ గుర్తుకు ఓటేస్తేనే సంక్షేమాభివృద్ధి


మడకశిర: ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప


తమ్మడేపల్లిలో ర్యాలీగా వస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

- చంద్రబాబు మాయమాటలు నమ్మొద్దు
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప

మడకశిర/అమరాపురం: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేయ్యాలని మడకశిర వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం అమరాపురం మండలంలోని తమ్మడేపల్లి, నగోనపల్లి, దేవగానపల్లి, గొడనకుంట, అమరాపురం, హలుకూరు, ఉదుగూరు, చిట్నడకు, కాచికుంట గ్రామాల్లో రాష్ట్ర వైఎస్సార్‌సీపీ సంయుక్త కార్యదర్శి వాగేష్, బీసీ విభాగం ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు, మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్, స్థానిక సర్పంచులు గిరిజమ్మ, హనుమక్క, వాగేష్ ఆధ్వర్యంలో మడకశిర ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప రోడ్ షో నిర్వహించారు. అలాగే మడకశిర మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప పార్టీ నాయకులతో కలసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

ప్రజలకు అండగా ఉంటా....

ఈ ప్రచారంలో ఈరలక్కప్ప మాట్లాడుతూ వైఎస్ జగన్‌ను మరోసారి సీఎం అయితేనే పేదలకు సంక్షేమ పథకాలు కొనసాగుతాయని తెలిపారు. లేకపోతే సంక్షేమ పథకాలు అందక పేదలు నష్టపోవాల్సి ఉంటుందన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు అధికారం కోసం తప్పుడు హామీలు ఇస్తున్నారని విమర్శించారు. 2014 ఎన్నికలకు ముందు 600కు పైగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాలను మోసం చేశారన్నారు. బాబుమాయ మాటలను నమ్మి మోసపోవద్దని కోరారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలకు అండగా ఉండి సేవ చేస్తానన్నారు. తనతో పాటు ఎంపీ అభ్యర్థి శాంతమ్మను కూడా భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి హెచ్‌బీ నర్సేగౌడ్, కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ నళిని, రాష్ట్ర కార్యదర్శి వైసీ గోవర్ధన్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ పుట్ట కామప్ప, స్థానిక కౌన్సిలర్ సావిత్రమ్మ, జేసీఎస్ కన్వీనర్ విక్రమ్ , మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, వైస్ చైర్‌పర్సన్ వెంకటలక్ష్మమ్మ, వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, కుంచిటి వక్కలిగ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు వీరక్యాతరాయప్ప, గగన, సర్పంచులు గిరిజమ్మ, వాగేష్, హనుమక్క, ఎంపీపీ ఈరన్న, జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క, వైస్ ఎంపీపీలు లలితమ్మ, క్రిష్ణమూర్తి, కౌన్సిలర్లు అంజన్ కుమార్‌యాదవ్, అన్సర్, అక్రమ్, నాగేంద్ర, దాసన్న, మేఘన రమేష్, శ్రీనివాస్, సతీష్‌రెడ్డి, తిమ్మక్క, సిద్దప్ప, కోఆప్షన్ సభ్యులు క్రిష్ణమూర్తి, ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథిని మళ్లీ గెలిపిద్దాం


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు నవీన్‌నిశ్చల్, చిత్రంలో ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక


19వార్డులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక, చిత్రంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘని, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, మధుమతిరెడ్డి

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక, జిల్లా అధ్యక్షుడు నవీన్‌నిశ్చల్

హిందూపురం: సంక్షేమ సారథి జగనన్నకు మళ్లీ పట్టం కడదామని హిందూపురం వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి టీఎన్. దీపిక, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు నవీన్‌నిశ్చల్ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా హిందూపురం మున్సిపాల్టీ పరిధిలోని 13, 14, 19, 20 వార్డులలో అశేష జనవాహిని మధ్య ప్రచారం సాగించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎమ్మెల్యే అభ్యర్థి టీఎస్. దీపిక, జిల్లా అధ్యక్షుడు నవీన్ నిశ్చల్, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘని మాట్లాడారు. ఎన్నికల సమయంలో కుటుంబంతో కనిపించి తర్వాత పండుగలు, పబ్బాలకు వచ్చే నాయకులం కాదన్నారు. స్థానికంగానే ఉండి ప్రజలకు సేవ చేస్తామన్నారు. మనందరికీ మేలు చేసే జగనన్న ప్రభుత్వం మళ్లీ వస్తేనే అభివృద్ధి, సంక్షేమం కొనసాగుతాయన్నారు. పేద వర్గాలు బాగుపడాలనే జగనన్న అనేక సంక్షేమ పథకాలు అందించారని చెప్పారు. 2019 ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చారన్నారు. ఇప్పుడు మరోసారి జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తే పేదలకు మరింత మంచి జరుగుతుందన్నారు. ఎన్నికల ఈవీఎం బ్యాలెట్ నమూనాలో వరుస నం.2లో ఎమ్మెల్యే అభ్యర్థి టీఎన్.దీపిక, వరుస నంబర్ 3లో ఎంపీ అభ్యర్థి బి.శాంతమ్మ ఫ్యాన్ గుర్తులపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు చౌళూరు మధుమతిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్ చైర్మన్ బలరాంరెడ్డి, రాష్ట్ర డైరెక్టర్లు జనార్దన్‌రెడ్డి, లక్ష్మినారాయణ వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు మాజన్, పరుశురాం,సునీత, వెంకటేష్‌రెడ్డి,నాయకులు సాధిక్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఆలయాభివృద్ధికి రూ.లక్ష విరాళం


రూ. లక్ష చెక్కు అందిస్తున్న లోక్‌నాథ్, శివప్రసాద్

రొళ్ల: మండల పరిధిలోని ఆర్.వద్రహట్టిలోని ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి బుధవారం కమిటీ సభ్యులకు హెచ్‌ఎం పల్లి చెందిన మాజీ మంత్రి హెచ్‌బీ నర్సేగౌడు తనయులు లోక్‌నాథ్, వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ డాక్టర్ శివప్రసాద్ రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారిని ఆలయ కమిటీ ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ నాగరాజు, వార్డు మెంబర్ రాజప్ప, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎన్నికల ప్రచారం

అగళి: మండల పరిధిలోని ఆలూడి, కొమరేపల్లి, మధూడి, నరసాంబూది, ఎంఎం పాళ్యం, రామనపల్లి, హెచ్‌డీ హళ్లి, పీ బ్యాడేగర్, అగళి గ్రామంలో గురువారం ఉదయం 9 గంటల నుంచి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, తెలిపారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఈరలక్కప్ప, శాంతమ్మ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

వలంటీర్ల రాజీనామా


ఈఓఆర్డీ ఈశ్వరయ్యకు రాజీనామాలు అందజేస్తున్న వలంటీర్లు

చిలమత్తూరు: మండలంలోని పలగలపల్లి, కోడూరు పంచాయతీలకు చెందిన ఆరుగురు వలంటీర్లు రాజీనామా చేశారు. ఈ మేరకు వారు ఈఓఆర్డీ ఈశ్వరయ్యకు రాజీనామా పత్రాలను అందజేశారు.

19 మి.మీ వర్షపాతం నమోదు

అమరాపురం: మండలంలో మంగళవారం రాత్రి కురిసిన ఓ మోస్తారు వర్షానికి వాతావరణం చల్లబడింది. 19.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావడంతో రైతులు కూడా ఊపిరి పీల్చుకున్నారు. వర్షం పడక వక్క, తమలపాకు తోటల రైతులు ఇబ్బందులు పడేవారు. వాన పడటంతో వారికి కొంతమేర ఉపశమనం కలిగింది.

రుణాలు బలవంతంగా వసూలు చేయొద్దు


మాట్లాడుతున్న ఈఓ జానకీరాం

పావగడ: అన్ని బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు రుణాల వసూలుకు రుణ గ్రహీతలకు నోటీసులు పంపకూడదని బ్యాంకు మేనేజర్లు, ఫైనాన్స్ సంస్థల నిర్వాహకులకు స్థానిక టీపీఎస్ ఈఓ జానకీరాం సూచించారు. స్థానిక టీపీఎస్ మీటింగ్ హాలులో బుధవారం నిర్వహించిన బ్యాంక్ మేనేజర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రుణ గ్రహీతలు స్వచ్ఛందంగా రుణాలు కడితే కట్టించుకోవాలని, బలవంతంగా వసూలు చేయడం, ఇళ్ల వద్దకు వెళ్లి వేధించడం చేయొద్దన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు

- ఖాళీ అవుతున్న టీడీపీ, కాంగ్రెస్


మడకశిర: కాంగ్రెస్ కార్యకర్తలను ఆహ్వానిస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి వైసీ గోవర్ధన్‌రెడ్డి


టీడీపీ వారికి కండువా వేసి ఆహ్వానిస్తున్న నందన, పుట్టమ్మ


వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న మడకశిర అసెంబ్లీ ఇన్‌చార్జ్ అనంతరాజు

మడకశిర: పట్టణంలోని 8వ వార్డుకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు రాష్ట్ర కార్యదర్శి వైసీ గోవర్ధన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. కాంగ్రెస్ కార్యకర్తలు గంగప్ప, శివప్ప, గంగాధర్, వెంకటరాముడు, సుబ్బరాయప్ప,రాజేష్, చరణ్, అంజినమ్మ, నాగేంద్ర, సాయికుమార్, మంజునాథ్, నందిని, అనిల్‌కుమార్, అఖిల, సుజాత, మంగమ్మ, నాగమణి, సుబ్రమణ్యం, పార్వతి, నాగమ్మ, మనోహర్, జాహ్నవి, అంజి, సరోజమ్మ, శివప్రసాద్, హరిప్రసాద్, నయన తదితరులు వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఆయన కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

మడకశిరరూరల్: మండల పరిధిలోని గొడనహళ్లి, గుడ్డంపల్లికు చెందిన 10 కుటుంబాలు టీడీపీని వీడి బుధవారం మహిళా విభాగం ప్రచార కమిటీ ఇన్‌చార్జ్ వైజీ నందన, సర్పంచ్ పుట్టమ్మ, ఏడీసీసీ బ్యాంకు మాజీ ఉపాధ్యక్షులు ఆనందరంగారెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. మాజీ ఎంపీటీసీ నాగరాజు, మంజు, రాజప్ప వారి అనుచరులకు వారు కండువాలు కప్పి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. మరోవైపు జీవీపాళ్యం, బంద్రేపల్లి గొల్లహట్టి గ్రామాలకు చెందిన 15 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీని వీడి బుధవారం మడకశిర అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జ్ అనంతరాజు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. మారేగౌడ్, రంగనాథ్, యోగేష్, చిత్తనగిరి, తిప్పేస్వామి, నాగేష్, సిద్దేశ్, రామేగౌడ్, ఎస్ రంగనాథ్, ఈరేగౌడ్,బీ రంగనాథ్, బసవరాజు, చంద్ర,ఈ సిద్దేశ్, రాజ్‌కుమార్‌లకు ఆయన కండువా వేసి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు.

గుడిబండ: మండల పరిధిలోని కేకాతి గ్రామానికి చెందిన రామలింగప్ప, నాగార్జున, పుట్టలింగప్ప, నాగభూషణం తదితర కుటుంబాలు బుధవారం వైఎస్సార్‌సీపీ పార్టీలోకి చేరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్ వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. జెడ్పీటీసీ భూతరాజు తదితరులు పాల్గొన్నారు.

రొళ్ల: మండల పరిధిలోని ఆర్.వద్రహట్టిలో బుధవారం కాంగ్రెస్, టీడీపీ పార్టీలకు చెందిన కాంతరాజు, మంజునాథ్, వెంకటేష్, గంగరాజు, శివాజీ, నాగరాజు, నాగన్న, దేవరాజు, నగేష్ తదితరులు వారి అనుచరులతో కలిసి సుమారు 20 కుటుంబాలు ఆ పార్టీని వీడి వైఎస్సార్‌సీపీ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి మాజీ మంత్రి హెచ్‌బీ నర్సేగౌడు తనయుడు, పార్టీ మాజీ మండల కన్వీనర్ డాక్టర్ శివప్రసాద్ వైఎస్సార్‌సీపీ పార్టీ కండువాను వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

గుడిబండ: మండల పరిధిలోని గుడ్డదహళ్లికి చెందిన రాజుగౌడ్, షణ్ముకగౌడ్, మారేగౌడ, గిరీష్, యతీష్, గంగాధర్, ప్రదీప్, మూర్తి తదితర కుటుంబాలు బుధవారం రాత్రి వైఎస్సార్‌సీపీ పార్టీలోకి చేరారు. ఎన్నికల ఇన్‌చార్జ్ అనంతరాజు వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో రొళ్ల మండల కన్వీనర్ నరసింహారెడ్డి, నాయకులు మూర్తి, కేషవమూర్తి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.


గుడిబండ: పార్టీలోకి చేరిన వారితో జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్, జెడ్పీటీసీ సభ్యుడు భూతరాజు


ఆర్.వద్రహట్టిలో శివప్రసాద్ సమక్షంలో పార్టీలో చేరుతున్న టీడీపీ, కాంగ్రెస్ కార్యకర్తలు


వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ అనంతరాజు

వైభవంగా గంగమ్మదేవి రథోత్సవం



పూల రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం (ఇన్‌సెట్‌లో) అలంకరణలో గంగమ్మ

పావగడ: స్థానిక నల్లరాళ్ల గంగమ్మదేవి, ఏడు అక్కమ్మగార్ల జాతర మహోత్స వేడుకలు అంగరంగ వైభవంగా జరిగింది. జాతర చివరి రోజైన బుధవారం రాత్రి 7.30 గంటలకు అమ్మవారి పూల రథోత్సవం ఘనంగా నిర్వహించారు. గంగమ్మదేవి ఉత్సవమూర్తిని ప్రత్యేక అలంకరించి రథంపై ఉంచి ఊరేగించారు. వందలాది మంది భక్తుల జయ జయ ధ్వనుల మధ్య రథోత్సవం కనుల పండువలా సాగింది.

ప్రచారంలో దూసుకెళ్తున్న 'ఫ్యాన్'

- అన్ని గ్రామాల్లో జోరుగా వైఎస్సార్‌సీపీ శ్రేణుల ప్రచారం
- సంక్షేమాభివృద్ధిని వివరిస్తూ ఓటడుగుతున్న నాయకులు


ముద్దిరెడ్డిపల్లిలో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ జయమ్మ


గుడిబండ: ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ కరుణాకర్, వైఎస్సార్‌సీపీ శ్రేణులు


4వ వార్డులో ప్రచారం సాగిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు దాదు


చౌళూరులో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకురాలు మధుమతిరెడ్డి


కాకి పంచాయతీలో జేసీఎస్ కన్వీనర్లు లోకేష్, నాగేంద్రతో కలిసి ప్రచారం పాల్గొన్న పార్టీ శ్రేణులు

హిందూపురం: సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు దూసుకెళ్తున్నాయి. పట్టణం నుంచి మారుమూల గ్రామాల దాకా ఆ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. చౌళూరు పంచాయతీలో బుధవారం వైఎస్సార్‌సీపీ నాయకురాలు చౌళూరు మధుమతిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక, ఎంపీ అభ్యర్థి శాంతలను గెలిపించాలని కోరుతూ ఇంటింటికి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ రత్నమ్మ, సర్పంచ్ నంజప్ప, ఎంపీటీసీ కృష్ణవేణి, మాజీ సర్పంచ్ రాజు, వైస్ సర్పంచ్ మహేంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు లోకేష్‌రెడ్డి, నాగరాజు, గంగాధర్, ప్రకాష్, సూరి, నరేష్, వాసు తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం టౌన్: వైఎస్సార్‌సీపీ తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న దీపిక, ఎంపీ అభ్యర్థి శాంతమ్మలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం వైఎస్సార్‌సీపీ నాయకులు బాలాజీ మనోహర్ ఆధ్వర్యంలో చలివేందుల, కొండూరు, లేపాక్షి, మామిడిమాకులపల్లి గ్రామాల్లో నాయకులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి, చలపతి, ఆదినారాయణరెడ్డి, అంజనారెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఆదిమూర్తి, అమానుల్లా, రామాంజినేయులు, గంగాధరప్ప తదితరులు పాల్గొన్నారు.

గుడిబండ: బడుగు, బలహీనవర్గాల సర్వతోముఖాభివృద్ధి జగనన్నతో సాధ్యమని సర్పంచ్ కరుణాకర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో బుధవారం వైఎస్సార్‌సీపీ పార్టీ నాయకులతో కలిసి పెద్ద ఎత్తున ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఈరలక్కప్ప, బోయ శాంతమ్మ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఓటర్లకు అభ్యర్థించారు. నాయకులు కదురప్ప, మంజునాథ్, యువరాజ్, నటరాజ్, ఇంద్ర, మహాలక్ష్మీ, సుజాత, కదురమ్మ, రాయుడు, రాజు తదితరులు పాల్గొన్నారు.

రొళ్ల: తాలూకా ఎన్నికల ఇన్‌చార్జ్ అనంతరాజు, సర్పంచులు ప్రకాష్, చిన్నరంగప్ప, ఎంపీటీసీ జగదీష్‌బాబు తదితరులు హొట్టేబెట్ట, రత్నగిరి పంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాల్లో జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ మండల కన్వీనర్ డాక్టర్ శివప్రసాద్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రంగేగౌడు, సర్పంచ్ హరిక్రిష్ణ, ఎంపీటీసీ లింగరాజు గుడ్డగుర్కి పంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాలు, కాకి పంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాల్లో ఎంపీపీ కవిత, దొడ్డేరి పంచాయతీ పరిధిలోని పిల్లిగుండ్ల, రంగనపల్లి, బండ కాలనీ తదితర గ్రామాల్లో జేసీఎస్ తాలూకా బూత్ ఇన్‌చార్జ్ నాగేంద్ర, రొళ్ల పంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాల్లో సర్పంచ్ రామలక్ష్మమ్మ తనయుడు ప్రసన్నకుమార్, నాయకుడు నగేష్‌రంగారెడ్డి, సచివాలయం కన్వీనర్ బసవరాజు, మల్లినమడుగు పంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాల్లో వైఎస్ ఎంపీపీ రత్నమ్మ, సర్పంచ్ శారదమ్మ తనయుడు ఎంజీయంజారప్ప పార్టీ శ్రేణులతో కలిసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. మండల కన్వీనర్ నరసింహారెడ్డి, జేసీఎస్ కన్వీనర్లు లోకేష్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

అమరాపురం: మండలంలోని హేమావతి, నిద్రగట్ట, ఆలదపల్లి, బసవనపల్లి, కె.శివరం, వి.అగ్రహారం, వలస, మద్దనకుంట గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పోరేషన్ డైరెక్టర్ గగన, ఎంపీపీ ఈరన్న, సర్పంచులు తిప్పేస్వామి, మంజల, భాగ్యమ్మ, గిరిజమ్మ, గోవిందరాయ, ఎంపీటీసీలు లక్ష్మీదేవి, కెంచప్ప, నరసింహమూర్తి, జయరామ్, నిద్రగట్ట నటరాజు, ఈరన్న, అశోక్, మంజునాథ, గుజ్జారప్ప భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

మడకశిరరూరల్: మండలంలోని 16 గ్రామ పంచాయతీల పరిధిలో గ్రామ గ్రామాన బుధవారం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే ,ఎంపీ అభ్యర్థులు ఈరలక్కప్ప, శాంతమ్మల గెలుపునకు జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మంచి సంక్షేమ పాలన అందిస్తున్న జగనన్నను మరోసారి ఆశీర్వదించి సీఎంగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

అగళి: మండల పరిధిలోని అని గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు గడప గడపకూ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన సంక్షేమాభివృద్ధిని వివరించి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఈరలక్కప్ప, శాంతమ్మలను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యకమంలో మండల నాయకులు, మహిళా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి టీఎన్ దీపిక, ఎంపీ అభ్యర్థి శాంతమ్మకు అత్యధికంగా ఓట్లు వేసి మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ పురుషోత్తమరెడ్డి, మండల కన్వీనర్ రాజారెడ్డి, సీనియర్ నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లోని గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచులు తిరుమలేష్, మురళి, సంధ్య, లక్ష్మీదేవమ్మ, చామంతి, శంకర్‌రెడ్డి, లక్ష్మీపతిరెడ్డి ఎంపీటీసీ సభ్యులు జగన్మోహన్‌రెడ్డి, ఆదినారాయణ, మంజునాథ్‌రెడ్డి, రాఘువేంద్రరెడ్డి, సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, అన్సార్ అహ్మద్, మద్దిపి లక్ష్మీనారాయణ, అమరనాథ్‌రెడ్డి, సదాశివరెడ్డి, హనుమంతరెడ్డి, నయీముల్లా, షాకీర్, హరి తదితరులు పాల్గొన్నారు.


చలివేందులలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


కొడికొండలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు


హేమావతిలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు


హెచ్‌ఆర్ పాళ్యం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులు


కోడిపల్లిలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ భర్త కామరాజు, నాయకులు